# అంచలంచలుగా ప్రకటన గ్రంధ వివరణ - కార్యక్రమం 2

**అనౌన్సర్:** నేడు ప్రతీ నలుగురు క్రైస్తవులలో ఒకరు క్రీస్తు తమ జీవిత కాలంలో వస్తాడని నమ్ముతున్నారు. భవిష్యత్తును గురించి ఆసక్తితో ఉన్న మనందరికీ ప్రకటన దేవుని సదేశం. క్రీస్తు చివరగా బోధించిన సంఘారోహణ, రెండవ రాకడ, అంత్య తీర్పు వంటి ముఖ్యమైన అంశాలతో పాటు, సాతానుకు, అంత్య క్రీస్తుకు అబద్ధపు బోడలను అనుసరించే వారికి చివరికి ఏమి జరుగుతుందో ఈ ప్రకటన గ్రంధం చెబుతుంది. మహా శ్రమల కాలంలో, అర్మగిద్ధోను యుద్ధంలో, రెండవ రాకడలో యేసు భూమికి తిరిగి వచ్చినప్పుడు, భవిష్యత్తులో ఏమి జరుగు తున్నదో యేసు ఈ గ్రంధంలో తెలియజేస్తున్నాడు. ఈ గ్రంధంలో ఆయన సహస్రాబ్ది గురించి, మానవులందరూ ఎదుర్కోను అంత్య తీర్పును గురించి, ప్రజల కొరకు చేసిన నిత్య ప్రణాలికల గురించి తెలుపుతున్నాడు.

ఈ రోజు దేవుడు మన భవిష్యత్తు కొరకు ఏర్పాటు చేసిన విషయాల్ని మీరు అర్ధం చేసుకొనేలా ప్రకటన గ్రంధంలో ఆయన చెప్పిన సంగతులను విడమరిచి వాటిలోని మర్మములను మీకు వివరించబోతున్నాము. జాస్ ఆంకెర్బర్గ్ షో లోని ఈ ప్రత్యేక కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాము.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మా కార్యక్రమానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం. ప్రకటన గ్రంధంలో ఏమున్నదనే చక్కని అంశాన్ని చర్చిస్తున్నాం. క్రైస్తవులెందుకు దీన్ని అర్ధంచేసుకోలేక పోతున్నారు? దేవుడు మనం గ్రహించాలని ఆశిస్తున్న వాగ్దానాలేమిటి?భవిష్యత్తును గురించి ఆయన వెల్లడించిన సమాచారాన్ని చెప్పండి.

ప్రజలకు ప్రకటన గ్రంధంలో ఉన్న మర్మాలను అర్ధమయ్యేలా సులభశైలిలో ఈ నాటి మన అతిధి Dr. Jimmy DeYoung వాలే చెప్పగలిగిన వ్యక్తి మరొకరు లేరు. ఈయన జర్నలిస్టుగా ఇశ్రాయేలులో జీవించారు. చాలాకాలంనుండి ఇశ్రాయేలు ప్రధాన మంత్రులందరితోను పత్రికల కోసం భేటీచేసాడు, మధ్యప్రాచ్యంలోని నాయకులతో మాట్లాడాడు. ఇతడు ప్రవచనాల్లో పండితుడు. బైబిలును క్షుణ్ణంగా అధ్యయనం చేసాడు. జిమ్మీ ఇప్పుడు అసలు విషయానికి వద్దాం. మీరు పోయిన వారం ప్రకటన గ్రంధం గురించి చెప్పిన సంగతులను క్లుప్తంగా వివరించండి. ఆ తర్వాత యేసు క్రీస్తు వ్యక్తిత్వాన్ని గురించి చర్చించుకుందాం. ప్రకటన గ్రంధంలో ఆయన మనకు వెల్లడి చేసిన మర్మాలు. నేడు ప్రకటన గ్రంధంలోంచి మమ్మల్ని నడపించండి.

డా. జిమ్మీ డేయోంగ్: ఇక్కడ మూడు స్తంభాలున్నాయి. జాస్, ప్రకటన గ్రంధంలో తెలియజేయబడిన, దేవుని కేలండరు లోని మూడు ప్రధాన కార్యక్రమాలకు ఇవి ప్రతినిధిలు. మొదటి సంఘటనకు ముందు, ఒకటీ, రెండు, మూడు అధ్యాయలుంటాయి. ఇది నాలుగో అధ్యాయం మొదటి వచనం. సంఘం పైకెత్తబడుతుంది. ఆర్భాటముతో, ప్రధాన దూత శబ్దముతో దేవుని బూరతో మనం ఆకాశమునకు ఎత్తబడతాం. ఆ సంఘటనకు తర్వాతి సంగాతనకు మధ్య ఏడు సంవత్సరాల విరామమున్నది. ఇది దేవుని న్యాయ తీర్పు జరిగే భయంకరమైన కాలం. దీనినే మహా శ్రమల కాలమంటున్నారు.

తర్వాత ఈ స్థంభం ఏమి చేబుతున్నదనగా, మూడు స్తంభాలలో ఇది రెండవ స్థంభం, క్రీస్తు తిరిగి భూమికి దిగి రావడం, ఆయన ప్రత్యక్షతను తెలుపుతుంది. యేసు క్రీస్తు రెండవ రాకడ సమయంలో ఆయన యెరూషలేములోని ఒలీవల కొండపైకి దిగివస్తాడు. ఆ తర్వాత వెయ్యేండ్ల పరిపాలన ప్రారంభమౌతుంది. సాతాను ఆ వెయ్యేండ్లు బంధింప బడి ఉంటాడు. యేసు క్రీస్తు ఆ వెయ్యి సంవత్సరాలు తన రాజ్యాన్ని పరిపాలిస్తాడు.

ప్రకటన గ్రంధంలోని మూడు ముఖ్యమైన సంఘటనలలో చివరి సంఘటన మహా ధవళ సింహాసన తీర్పు. యేసు క్రీస్తే ఇక్కడ తీర్పు తీర్చును. వారు మంచి వారా, పాపులా అని నిర్ణయించే స్థలం కాదిది. పాపులు కానివావ్వరూ మహా ధవళ సింహాసనము ముందు నిలువబడరు. వీరి పేరులు జీవగ్రంథమందు వ్రాయబడలేదు. సాతాను, అంత్యక్రీస్తు, అబద్ధ ప్రవక్త ఉన్న అగ్ని గుండములో వీరు కూడా పడవేయబడుదురు. దాని తరువాత నిత్యకాలపు భవిష్యత్తు, క్కొత్త ఆకాశం, కొత్త భూమి, నూతన యెరూషలేము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది ఈ అంశాలలో ఒక్కొక్క అంశానికి ఎన్ని అధ్యాయాలను కేటాయించి వ్రాయబడినదో చెప్పండి. ఎందుకంటె ఇక్కడ ఒక చిన్న అంశానికి 15 అధ్యాయాలను కేటాయించారు.

**డా. జిమ్మీ డేయోంగ్:** ఇక్కడ నాలుగో అధ్యాయం ఒకటో వచనం సంఘం పైకెత్తబడటం. బూరధ్వని వంటి స్వరం యోహానును పైకి ఎక్కి రమ్మ అని పిలుస్తున్నది. ఆ తర్వాత పతోమ్మిదో అధ్యాయం పదకొండు తర్వాత క్రీస్తు మరలా భూమికి రావడం గురించి చెప్పబడింది. ఆయన శ్వేతాశ్వంపై కూర్చున్నాడు. సంఘంపైకెత్తబడినప్పుడు ఆకాశంలో ఆయనతోటి కలిసి, ఆయనతోనే ఉన్న మనం ఆయనతోటి తెల్లని గుఱ్ఱాలపైన స్వారీ చేస్తూ యెరూషలేముకు తిరిగి వస్తాం. ఈ వెయ్యేండ్ల పరిపాలన కాలం, ఇరవైయ్యవ అధ్యాయం 1-6 వచనాలు. ఆ తరువాత ఇరవైయ్యవ అధ్యాయం 11-15 వచనాలు,. మహా ధవళ సింహాసనపు తీర్పు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : సరే, ఇప్పుడు మొదటి నుంచి గమనిద్దాం. సంఘారోహనానికి, లేక మనం భూమిపైన న్యాయ తీర్పుల కాలానికి రాకముందే, యేసు క్రీస్తు గురించి ఏమి చెప్పబడిందో పరిశీలిద్దాం. ఆయన తనను గురించి యేమని వెల్లడించు కున్నాడు?

డా. జిమ్మీ డేయోంగ్: తీర్పు తీర్చేందుకు వస్తున్నానని ఇక్కడ చెప్పాడు, జాస్ ఒకటవ అధ్యాయములో ఆయన రూపురేఖలవర్ణన ఉన్నది. నీవూ, నేనూ ఇక్కడి సంగతుల్ని లోతుగా గమనించాలి. వాస్తవ మేమిటంటే, యేసు క్రీస్తు పవిత్రతను, సుదీర్ఘ వయస్సును సూచించే తెల్లని తల వెండ్రుకలతో కనిపిస్తున్నాడు. అగ్ని జ్వాలలవంటి నేత్రములు. యేసు క్రీస్తు జరుగుతున్న వాటినన్నిటిని చూడగలడని బైబిలులో అనేక సందర్భాలలో వ్రాయబడి యున్నది. ఆయన స్వరం విస్తార జల ప్రవాహముల ధ్వని. గతంలో ఈ లోకాన్ని ఒక్క మాటతో సృష్టించిన ఈ స్వరం, సంఘారోహణమప్పుడు మనలను ఆయనతో కలుసుకొమ్మంటుంది. ఐతే అదే స్వరం, "నేను మిమ్ములను ఎన్నడునూ ఎరుగను అక్రమము చేయువారలారా, నాయుద్ధనుండి తొలగి పొమ్మంటుంది" ఆయన పాదములు కొలిమిలోనుండి వచ్చిన అపరంజితో సమానమై, ఆయన తీర్పు తీర్చేందుకే వస్తున్నాడని తెలుపుతున్నాయి. ఆయన ముఖము సూర్యునివలే ప్రకాశిస్తున్నది. మనం చూచినప్పుడు, ఆయన కుడి చేతిలో ఏడు నక్షత్రాలు ఉన్నాయి, ఏడు సువర్ణ దీప స్తంభముల మద్య నడుస్తున్నాడు. గమనించండి, ఆ ఏడు నక్ష్యత్రములు ఏడు సంఘములకు దూతలనియూ, ఆ ఏడు దీప స్తంభములు ఏడు సంఘములనియు, ఒకటవ అధ్యాయం ఇరవైయ్యవ వచనములో ఉన్నది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఔను! నేను మొదటివాడను, కడపటి వాడను జీవించు వాడనన్నాడు. క్రీస్తు తన జీవాన్ని అందరికీ ఇవ్వగలడని దీని వలన గ్రహిస్తున్నాం. పాతాళము మరియు పరలోకము యొక్క తాళపుచెవులు నాయొద్ద ఉన్నవన్నాడు.

డా. జిమ్మీ డేయోంగ్: ప్రకటన 1:18 సమస్తమునకూ మన విశ్వాసానికి మూలరాయిగా ఉన్నది. యేసు ఇక్కడ సాక్ష్యమిస్తున్నాడు, "మృతుడనైతిని కానీ యుగయుగములకు సజీవుడనై యున్నాను" ఆయన మాట

నిజమని ఇది నిరూపిస్తున్నది. మృతులలోంచి లేచాడు, చేస్తానన్న పనిని చేయగలడనెందుకు ఇది నిరూపణ. పునరుత్థానుడైనందున అందరికీ జీవమివ్వగలడు. ఇది మన విశ్వాసానికి మూలరాయియే కాక ప్రపంచానికి కూడా ఇది పునాదిరాయి. పునరుత్థానుడైన క్రీస్తు మాత్రమే భవిష్యత్తులో మనకు ఏమౌతుందో చెప్పగలడు. దీనినే ఆయన 19వ అధ్యాయం ఒకటవ వచనంలో చెబుతున్నాడు. గతంలో జరిగిన సంగతులను వ్రాయమని, వర్తమానంలో జరుగుతున్న సంగతులను, భవిష్యత్తులో జరగనైయున్న సంగతులను వ్రాయమని ఆయన యోహానుకు చెప్పాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది పునరుత్థానం తర్వాత, క్రీస్తు సంఘాలకు చెప్పిన చివరి మాటలు సువార్తలలో గాని, పౌలు పత్రికలలో గాని వ్రాయబడలేదు గాని, అవి ప్రకటన గ్రంధములోనే వ్రాయబడ్డాయి. ఏడు సంఘాలకు వ్రాయబడిన ఏడు పత్రికలు మనదరికీ కూడా వర్తిస్తాయి. దీనిని గురించి చెప్పండి.

**డా. జిమ్మీ డేయోంగ్:** ఏడు సంఘాలకు వ్రాయబడిన ఏడు పత్రికలూ నేటి సంఘాలకు ఎంతో ముఖ్యమైన సందేశాన్ని అందిస్తున్నాయి. పౌలు పత్రికలను గురించి చెప్పుకుందాం. మొదటి తిమోతి, రెండవ తిమోతిలోని పౌలు బోధల్నిగురించి మీరు, అపోస్థలుడైన పౌలు సంఘాలకున్న బాధ్యతలగురించి వీటిల్లో చెబుతున్నాడన్నారు. నిజానికి క్రీస్తు ఇక్కడ సంఘాలతో మాట్లాడుతున్నాడు. ఇక్కడ గ్రీకులో 'ఏంజెలోస్' అనే పదం ఉన్నది. పాస్టరు కాదు ఒక్కొక్క సంఘములోను దూతలు ఉన్నారు. దేవదూతలు ప్రతీ సంఘారాధనకు హాజరవుతారని మొదటి కొరింధీ 11 వ అధ్యాయం చెబుతున్నది. ఆయన చెబుతున్న సందేశం ఏడు సంఘాలన్నిటికీ తగినది. దేవదూతలకు ఈ సందేశానిచ్చిన తరువాత- తన రూపాన్ని గురించి ఆయన తెలియ జేస్తున్నాడు. ఒకటవ అధ్యాయంలోని రూపురేఖల గురించి మనము మాట్లాడుకున్నాము. నీ క్రియలను

నేనెరుగుదునని ఆయన సంఘాలతో చెబుతున్నాడు. మనల్ని గమనిస్తున్నాడు, అయన నేత్రములు అగ్నిజ్వాలలవాలే ఉన్నాయి. ఆయన సంఘములు చేయుచున్న పనిని గమనిస్తున్నాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : నిజమే, దీన్ని గురించి కొంచెం చర్చించుకుందాం. ప్రకటన 2:9 స్ముర్ణలోని సంఘపు దూతకు, ఇవి కొన్ని విషయాలు మాత్రమె, "నీ శ్రమను, నీ దరిద్రతను నేనెరుగుదును" అంటున్నాడు. సార్దీసులోని సంఘముతో మాత్రము, "నీ క్రియలను నేనెరుగుదును, జీవించుచున్నానన్న పేరు మాత్రము నీకున్నది కానీ నీవు మృతుడవే" అంటున్నాడు. ఫిలడెల్ఫియాలోని సంఘముతోను, "నీకున్న శక్తి కొంచమైయుండినను, నీవు నా వాక్యమును గైకొని నా నామము యెరుగగననలేదు" అన్నాడు. యేసుకు సంఘాలలో ఎటువంటి పరిస్థితి ఉన్నదో తెలుసు. ఇది మనకు ఎలా అన్వయిస్తుంది.

**డా. జిమ్మీ డేయోంగ్:** రెండు మూడు అధ్యాయాలను పరిశీలిస్తే, ఈ ఏడు సంఘాలకు ఇవ్వబడిన సందేశాలను అర్ధంచేసుకోగలం. ఐదు సంఘాలపైన నిదారోపన, రెండు సంఘాలను మెచ్చుకుంటున్నాడు - స్ముర్ణలోని సంఘాన్ని, ఫిలదెల్ఫియాలోని సంఘాన్ని. ఫిలడెల్ఫియా సంఘానికి శక్తి కొంచమైయున్నదని వ్రాసి ఉంది. ఐతే వారు దేవుని వాక్యపు అధికారంతోటి పనులు చేస్తునందున, క్రీస్తుకోసం ప్రపంచాన్నే అందుకోగలరు. ఐతే లవొదికయా సఘమును గురించి "చల్లగానైనను వెచ్చగానైనను లేక నులువెచ్చగా ఉన్నావు గనుక నా నోటనుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను" అంటున్నాడు.

ఈ పత్రికలలో ఆయన ఏంచెబుతున్నాడంటే, నేటి సంఘాలకు ఆయన చెబుతున్నది- నిజానికి అ ఏడు సంఘాలలో ఉన్న ఒక్కొక్కరికి ఆయన చెబుతున్నాడు, "మేల్కొనండి! మీరు చేస్తున్నదిది, మీరు చేస్తున్న పని నాకు తెలుసు". ఆ ఐదు సంఘాలతో ఆయన చెబుతున్నది మీరు మారుమనస్సు పొందితేనే సరి అనగా మీరు

తిరిగి తప్పిదమును సరిచేసుకుంటేనే సరి లేని యెడల మీ దీప స్తంభములను వాటి స్థానము నుండి తొలగించెదను. ఏడు సంఘములతో "వినుటకు చెవులు గలవాడు" చివరిగా ఆయన "వినుటకు చెవులు గలవాడు వినునుగాక మరియు జయించిన వారికి ... " అని చెప్పాడు. ఇప్పుడు, మొదటి యోహాను 5:4 ప్రకారం జయించిన వారెవరనగా, యేసు క్రీస్తును ప్రభువు మరియు రక్షకుడని అంగీకరించినవారు- ఈ జయించిన వారితో ఆయన అద్భుతమైన వాగ్దానములను చేస్తున్నాడు. ఎఫెస్సు సంఘముతో 2:7 లో "జయించు వానికి దేవుని పరదైసులో ఉన్న జీవవృక్ష ఫలములు భుజింప నిత్తును" అంటున్నాడు. ఇది నాకిష్టమైన వచనం అయితే ఏడు సంఘమలలోని జయించిన వారికి మరియు ఆయన చెప్పిన వాటిని చేయు వారికి ఆశీర్వాదములను ఇస్తున్నాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది ఇక్కడ రెండు నిజమైన, చారిత్రిక సంఘాలు కనిపిస్తున్నాయి, ఐననూఅవి నేడు లోకంలో ఉన్న ఏడు వేర్వేరు రకాల సంఘములను, ఆ సంఘములలో ఉన్న ఏడు వేర్వేరు రకాల క్రైస్తవులను గురించి తెలియజేస్తున్నది.

**డా. జిమ్మీ డేయోంగ్:** మీరన్నది నిజమే, అందుకే ఈ రెండు అధ్యాయాలు వ్యక్తిగత పరిశీలనకు ఎంతో ముఖ్యమైనవి. ప్రకటన గ్రంథములోని ఈ రెండు అధ్యాయాలపై సమయాన్ని వెచ్చించిన వారికి రక్షణ దొరుకుతుంది. పాస్టర్లు దీనిని ఏడు వారాల ధారావాహికగా సంఘాలలో బోధించాలి. అది మంచిది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : సరే ప్రకటనగ్రంధం మొదటి భాగంలో యేసు క్రీస్తు యొక్క రూపురేఖలు వివరించబడినాయి. ఈయన సాత్వీకుడైన క్రీస్తు కాదు. ఈ యేసుకు లోకంలో జరుగుతున్న అన్ని సంఘుతులు తెలుసు తీర్పు తీర్చేందుకు వస్తున్నాడు. ఆ తరువాత వ్రాయబడిన పత్రికలు నేడు మనం ఎలా జీవించాలో

తెలుపుతూ మన సంఘాలకు ఇవి వ్రాయబడినాయి. దీని తరువాత చిన్న విరామం తీసుకుందాం. తిరిగి వచ్చిన తరువాత, సంఘారోహనము తరువాత వచ్చే ఏడు తీర్పులను గురించి, అనగా ముద్రల తీర్పులను గురించి మనం వివరంగా చర్చించబోతున్నాం. చూస్తూనే ఉండండి వెంటనే వచ్చి దాని గురించి చర్చిస్తాం.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది తిరిగి వచ్చాం. ఇక్కడ డా. జిమ్మీ డేయాంగ్ తో ప్రకటన గ్రంధాన్ని గురించి చర్చిస్తున్నాం. భవిష్యత్తులో వస్తున్నాయని బైబిలు చెబుతున్న మొదటి తీర్పుల్ని పరిశీలిద్దాం. జిమ్మీ, ఇవి జరగా బోయే కాలాలను, ఇవెక్కడనుండి వస్తాయనే అంశాన్ని గురించి చెప్పండి.

**డా. జిమ్మీ డేయోంగ్:** జాస్, చివరి భాగంలో రెండు, మూడు అధ్యాయాలలో ఏడు సంఘాలకు వ్రాసిన పత్రికల గురించి చర్చించాం. ఈ మొదటి స్తంభం నాలుగు ఒకటవ వచనాన్ని సూచిస్తుంది. సంఘంఆరోహణమౌతుంది. యేసు సంఘాన్ని పిలుస్తున్నాడు. తర్వాత నాలుగవ అధ్యాయం రెండవ వచనం నుండి, 19 వ అధ్యాయం వరకు 16 అధ్యాయాలు మహా శ్రమల కాలాన్ని మనకు వివరంగా తెలియజేస్తున్నాయి. తరువాత పందొమ్మిదో అధ్యాయం, పదకొండులో క్రీస్తు భూమికి తిరిగి వస్తాడు క్రీస్తు భూమికి తిరిగి రావడాన్ని గురించిన వివరం ఇరవైయ్యవ అధ్యాయం మొదటి ఆరు వచనాలు - వెయ్యేండ్ల పరిపాలనా కాలంలో సాతాను బంధించబడి ఉండటం. యేసు యెరూషలేము సింహాసనంపై కూర్చుని పరిపాలన చేస్తాడు. ఇరవైయ్యవ అధ్యాయం 11 నుండి 15 వచనాలలో మహా ధవళ సింహాసనపు తీర్పు ఆ తర్వాత నిత్య భవిష్యత్తు ఉన్నాయి.

సంఘారోహణము తర్వాత జరిగే పనులను గమనించి నప్పుడు, ఐదవ అధ్యాయంలో మూడవ ఆకాశంలో జరుగుతున్న దృశ్యాన్ని మనం చూడగలం. దేవిడు ఒక గ్రంధాన్ని చేత పట్టుకుని కూర్చుని ఉన్నాడు. ఒక దూత, గ్రంధాన్ని ఎవరు విప్పగాలడని అడుగుతాడు. మరొక దూత "యేసు ఉన్నాడు కదా! ఆయన పరిశుద్ధుడు" అంటుంది. ఇదే అధికారానిచ్చే పత్రం. దీనిసే దేవుడు క్రీస్తుకు ఇవ్వబోతున్నాడు. భూమిని లోపరుచుకొనేందుకు, భూనివాసులను లోపరుచుకొనేందుకు, గట్టిగా ముద్రలు వేసి బిగించబడిన ఈతోలు చుట్ట గ్రంధాన్ని యేసు విప్పాలి అప్పుడు తండ్రి యగు దేవుడు కుమారుడగు యేసుకు భూరాజ్యపాలననిస్తాడు.

అప్పుడీ ఏడేండ్ల కాలం మొదలౌతుంది, క్రీస్తు ముద్రలు వేసి బిగించబడిన గ్రంధంపైని మొదటి మోద్రను విప్పుతాడు ఆరొఅధ్యాయమ్ ఒకటవ వచనం- తెల్లని గుఱ్ఱం మీద ఒకడున్నాడు. తలపైన కిరీటముంది, చేతిలో ఒక విల్లు - బాణాలు మాత్రంలేవు. శ్వేతాశ్వంపై స్వారీ చేస్తూ, జయించుచు, జయించుటకు బయలువెళ్ళాడు.

ఇతని వర్ణన యేసు క్రీస్తులా ఉన్నదని పలువురు ఇక్కడ చెప్పవచ్చు. యేసు తెల్లని గుఱ్ఱంపై వస్తాడని మనం ముందే చెప్పుకున్నాం. నేను, ఎక్కడున్నానో చూడండి. అందుకే ప్రకటన గ్రంథంలో కాలాన్ని గమనించడమే ముఖ్యం.  జాన్ సంఘంఆరోహణమైన తర్వాత నేను ఇక్కడ నిల్చున్నాను అప్పుడే ముద్రలు మొదలైయ్యాయి, మొదటి మూడున్నర ఏండ్లలో సంఘం ఆరోహణమైన ఏడేండ్ల తర్వాత యేసు శ్వేతాశ్వంపై భూమికి తిరిగి వస్తాడు.

ఇక్కడున్న వ్యక్తి అంత్య క్రీస్తు. ఈ పేరు 27 పేర్లలో ఒకటి గతంలో దానియేలు గ్రంధం ఏడవ అధ్యాయంలో అతని పేరు చిన్న కొమ్ము. తొమ్మిదవ అధ్యాయంలో రాబోవు అభిషిక్తుడు, దానియేలు పదకొండో అధ్యాయం- యిష్టప్రకారం పాలించే రాజు. ప్రకటన పదమూడో అధ్యాయం- సముద్రంలోంచి పైకి లేచే క్యారమృగం, ప్రజలందరూ ఆరాధించే మృగం, ప్రజలు కుడి చేతిమీదనైనను, నొసటిమీదనైనను ముద్ర వేయించుకోవాలి.

కొనుటకును, అమ్ముటకును ఇటువంటి ముద్ర గలవారికి మాత్రమె అతడు అధికారమిస్థున్నాడు. ఈ మొదటి మోద్రగా అంత్యక్రీస్తు తెల్లని గుఱ్ఱంపైన వచ్చి తానే నిజమైన మెస్సియా, యేసు క్రీస్తునని ప్రజల ముందు ప్రదర్శించుకునేందుకు ప్రయత్నిస్తాడు.

అతని చేతిలో విల్లున్నది కానీ బాణాలు లేవు. బైబిలు చూస్తే, అందరికీ నేను గుర్తుచేస్తున్నాను, ప్రకటన గ్రంథం మొదటినుండి చివరి వరకు, బైబిలులోని ఇతర భాగాలను ఇదువందల సార్లు ఉదాహరిస్తున్నది. ఎక్కువ భాగం పాతనిబంధనలోని ప్రవచన గ్రంథాలను, కొన్ని కొత్తనిబంధన భాగాలను కూడా ఉదహరించింది. మొత్తం బైబిలును అర్థంచేసుకోకుండా ప్రకటనను అర్థంచేసుకోవడం అసాధ్యం అనడానికి  ఇదే సాక్ష్యాదారం 9:27 అంత్యక్రీస్తు వస్తాడంటున్నది, అస్తీ కాక దానియేలు గ్రంథం 9:27 ఏడు సంవత్సరాల కాలాన్ని వివరిస్తున్నది. పునరుద్ధరించబడిన రోమను సామ్రాజ్యంలోని నియంత, అంత్యక్రీస్తు వస్తాడంటున్నది. ఇదే ఈ కాలపు యూరోపియను యూనియనుగా ఉండే అవకాశమున్నది.

అవకాశామున్నదన్నాను ఇదే సత్యమని నేను లేఖనాన్ని మార్చి గట్టిగా చెప్పలేను. పునరుద్ధరించబడిన రోమను సామ్రాజ్యపు సిద్ధాంతాలు యూరోపియను యూనియనులో ఉన్నాయనగలను. ఐతే అతడు పునరుద్ధరించబడిన రోమను సామ్రాజ్యంలోనుండి అధికారానికి వస్తాడు. యెరూషలేముకువెళ్లి, శాంతి ఒప్పందాన్ని దృవీకరిస్తాడు. సంతకం చేస్తాడని వ్రాయబడలేదు. సరిగ్గా అమలు చేయబడకుండా ఉన్న ఒప్పందాలను దృవీకరిస్తాడు. Camp David ఒప్పందం, OSLO ఒప్పందం ఇశ్రాయేలుకు, జోర్డానుకు మధ్య శాంతి ఒప్పందం, అంత్యక్రీస్తు వచ్చే సమయానికి అక్కడ ఉన్న ఒప్పందాలనన్నిటినీ దృవీకరిస్తాడ.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది అంత్యక్రీస్తు ఇప్పుడు లోకంలో ఎక్కడో జీవిస్తూ ఉన్నాడని గతవారం కార్యక్రమంలో చెప్పారు. దాన్ని మరికొంచం వివరించండి.

డా. జిమ్మీ డేయోంగ్: అతడు జీవిస్తూ ఉండాలి. ఎందుకంటె జాస్ బైబిలులోని ప్రవచనాలన్నీ నెరవేరిపోయాయి. ఇప్పుడు నేనందరికీ గుర్తుచేస్తున్నాను, సంఘారోహణమునకు ముందు జరగాల్సిన ప్రవచనాలలో ఒక్కటికూడా ఇప్పుడు మిగిలి లేదు. సంఘం ఆరోహణమైన తరువాత జరగాల్సిన ప్రవచనాలన్నీ తప్పక నెరవేరుతాయి.

యూరోపియను యూనియను ద్వారా ఆమోదించబడిన రాజ్యాంగ చట్టం స్థానంలోకి వచ్చిన Lisbon ఒప్పందం పైన 2007లో Lisbon, Portugal లు సంతకాలు పెట్టారు. ఈ Lisbon ఒప్పందం యూరోపియను యూనియనుకు పిలుపునిస్తున్నది. దీన్లో 27 దేశాలున్నాయిగాని. ఇటీవల ఫ్రాన్సు అధ్యక్షుడు సర్కోజ్ ద్వారా వచ్చిన మెడిటరేనియను యూనియనులోని ఇతర దేశాలు కూడా దీనితోటి కలుసుకోబోతున్నాయి. ఇవన్నీ మొత్తం కలుసుకున్న తరువాత కనీసం 45 దేశాలైనా దీనిలో కలుస్తాయని వీరు అంచనా వేస్తున్నారు. ఇవి పాత రోమను సామ్రాజ్యపు సరిహద్దులుగా ఉంటాయి. నిజానికి మెడిటరేనియను యూనియను స్థాపించబడినప్పటి ప్రధమ సభకు హాజరు కాని లిబియాకు చెందినా కలనలు కద్దాఫి, "సర్కోజ్ ఏమిచెయ్యాలనుకుంటున్నాడు? పాత రోమను సామ్రాజ్యాన్ని తిరిగి పునరుద్ధరిస్తాడా?" అన్నాడు. అలా చెయ్యాలనే అతడు ప్రయత్నిస్తున్నాడు.

ప్రతిపాదించబడిన ఈ ఒప్పందానికి బలమైన రాజకీయ, ఆర్ధిక, ప్రభుత్వ సహాయాలు అవసరం. రోములో, పాత రోమను సామ్రాజ్యపు సరిహద్దులలో ప్రధాన కార్యాలయం ఉండాలి. బలమైన నాయకుడు ఉండాలి. ఈ బలమైన రాజకీయ, ఆర్ధిక, ప్రభుత్వ అధికారాలున్న సంస్థ యూరోపియను యూనియను. పునరుద్దరించబడిన రోమా సామ్రాజ్యపు స్థానంలోకి వచ్చి పరిపాలన సాగించాలని పలుమార్లు అనేకులు పలు సూచనలిచ్చారు.

ఈ వ్యక్తి సాతాను చేత అధికారమును పొందుకున్న వ్యక్తి, ప్రకటన 13:2, ముందుకు వచ్చి సమాధాన ఒప్పందాన్ని దృవీకరిస్తాడు. అతడు బైబిలులో చెప్పాబడిన అన్ని పనులను పూర్తిచేస్తాడు. నిర్మించమని అతడు యూదులకు ఆజ్ఞ ఇచ్చిన దేవాలయంలోకి కూడా వెళ్తాడు. ప్రకటన 11: 1,2, యెరూషలేము నగరంలో దేవాలయపు కొండపై యున్న దేవాలయాన్ని అంత్యక్రీస్తూ అవమాన పరచగా పరిశుద్ధ పట్టణాన్ని కాలితో తొక్కుతారని చెప్తున్నది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మీరు ఈ సంగతిని నమ్ముతున్నానని మునుపు చెప్పారు, జాస్ సంఘారోహణము కోసం సాతాను వేచిచూస్తున్నాడు. దీనిని నియంత్రించే అధికారం అతనికి లేదని తెలియదు అతనికి. అంత్యక్రీస్తు సదా ఒకర్ని ప్రక్కనే సిద్ధంగా ఉంచుతాడు. యేసును దేవుడు లోకానికి పంపితే, అతడిని అంత్యక్రీస్తు లోకంలో వాడుకుంటాడు.

డా. జిమ్మీ డేయోంగ్: అందరికీ గుర్తుచేస్తున్నాను జాస్, ఎవ్వరో ఒక వ్యక్తిని అంత్యక్రీస్తుగా మేము చెప్పడములేదు. ఈ మనుష్యులపై అభియోగం తొలిగితే, యూరపు యూనియను అధ్యక్షులుగా ఉండగలిగిన ముగ్గురు ప్రధాన వ్యక్తులు, అంత్యక్రీస్తులుగా ఉండగల వారిని మినహాయిస్తే, ఇక అంతయుక్రీస్తు యెవరో మరొకడై యుండాలి. సాతాను ఒకరిని ఎంపిక చేసాడు, అతడు ఎవరైననూ సరే, సాతాను అతనికి భలాన్ని, శక్తిని అందజేసి, అధికార స్థానంలో కూర్చో పెడతాడు. పదమూడవ అధ్యాయం ఇదే చెబుతున్నది. ఇతనికై, అంత్యక్రీస్తుకై రంగం సిద్ధమవడం చూస్తున్నాము.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మంచిది జిమ్మీ ఇప్పుడు ముద్రల తీర్పులు గురించి చర్చించనున్నాము. రెండవ ముద్ర తీర్పు, యుద్ధాన్ని, భూమిపై యుద్ధపు తీర్పును గురించి మనకు తెలుపుతుంది. భవిష్యత్తులో

దేశాలు ఒక పద్ధతిలో అమర్చబడతాయని చెప్పారు, నేడు అది కనబడుతున్నది, దీన్ని గురించి వివరించండి. వచ్చేవారపు అంశాన్ని గురించి కూడా చెప్పండి.

**డా. జిమ్మీ డేయోంగ్:** చూడండి, యేసు క్రీస్తు ఒలీవల కొండ ప్రసంగములో యుద్ధములను గురించిన వదంతులను, దేశంపైన దేశం, రాజ్యంపైన రాజ్యం లేవదాన్ని గురించి మీరు వింటారు అన్నారు. మహా శ్రమల కాలపు ప్రారంభంలో కచ్చితముగా ఇదే జరగబోతున్నది. రష్యా, ఇరాన్, సిరియా, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, సౌదీ అరేబియా వంటి అనేక దేశాలు, ఇవన్నీ బైబిలులో ప్రస్తావించబడినాయి. దానియేలు గ్రంథం, యెహెజ్కేలు కీర్తనల గ్రంథంలో కూడా ఈ దేశాలన్ని ఇశ్రాయేలు పైకి లేచేందుకు చేతులు కలుపుతాయని, స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఒక సంగతి చెబుతున్నాను జాన్, గత పంతొమ్మిదేండ్లుగా మధ్య ఆసియాలో నివసిస్తున్నాను, ఈ దేశాలన్ని ఇశ్రాయేలుపై దాడికి చేతులు కలిపి సిద్ధమవడం చూస్తున్నాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది ప్రియులారా! ఆ యాదేశాలు దాడికి సిద్ధపడటం గురించి చర్చిద్దాం. వాక్యంలోని ముద్రల తీర్పును గురించి చర్చిద్దాం రాబోయే ఐదు వారాలలో ప్రకటన గ్రంధాన్నిపూర్తిగా పరిశీలిద్దాం.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: J Ashow.org**